@netifocusnews @focustv

http://epaper.netifocusnews.com
www.netifocusnews.com
TS-18-0006625

FOCUS TELUGU TV
అనునిత్యం - ప్రజాపక్షం

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | హైదరాబాద్ | శనివారం 30, నవంబర్ 2024 | పేజిలు: 04


# సంక్రాంతి లోపు రైతు భరోసా

- 10ఏళ్లలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదలకి ఇవ్వలేదు
- మూడేళ్లలో ప్రతీ ఊరికి బీటీ రోడ్ వేస్తాం
- కేసీఆర్‌ది నకిలీ దీక్ష: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నిజామాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 29:

**రైతులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న** రైతు భరోసాపై మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి కీలక ప్రకటన చేశారు. నిజామాబాద్ సమీపంలోని రాంరెడ్డి గార్డెన్‌లో (శుక్రవారం) నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం లో మంత్రి మాట్లాడుతూ.. సంక్రాంతికి ఎకరాకు 7వేల చొప్పున రైతు భరోసా వేస్తా మని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు కేసీఆర్ 10ఏళ్లలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదలకి ఇవ్వలేదని విమర్శించారు. వచ్చే నెలలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభిస్తామని తెలిపారు. 7లక్షల కోట్లు అప్పు చేసి కాళేశ్వరం కడతా అని చెప్పి కూలిపోయే కాళేశ్వరం కట్టారని విమర్శిం చారు. వచ్చే మూడేళ్లలో ప్రతీ ఊరికి బీటీ రోడ్ వేస్తామని.. మండలం నుంచి జిల్లా కేంద్రానికి రహదారి విస్తరణ చేస్తామని వెల్లడించారు. ప్రభుత్వం వచ్చిన మూడో రోజు నుంచే బావ బామ్మర్ది ప్రజా ప్రభుత్వం పడిపోతుందని విమర్శిస్తున్నారంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు అలాగే.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దీక్షా దివస్‌పై మంత్రి కోమటిరెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. "ఇందాక ఎక్కడోకాయన కేసీఆర్ బొమ్మ పెట్టి దీక్షా దివస్ అని పోస్టర్ చుసిన.. బీఆర్ఎస్ నేతల హడావిడి చూస్తే మిగతా 2లో..







## తెలంగాణ రాష్ట్ర సమితికి కరీంనగర్

# పురిటిగడ్డ

- ఉద్యమంపై గన్ను ఎక్కుపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి
- కేసీఆర్ ఆనవాళ్లు కాదు.. తెలంగాణ ఆనవాళ్ల చెరిపేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నం
- తెలంగాణ గొంతు బీఆర్ఎస్ మాత్రమే.. ఇంకెవరూ కాదు
- రాబోయే నాలుగేళ్లు ప్రజల కోసం పోరాటం చేద్దాం..
- ప్రతి వేదికలో తెలంగాణ పక్షాన పోరాడుదాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్ ప్రతినిధి,
(నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 29:

**దీక్షా దివస్ సందర్భంగా కరీంనగర్‌లోని** అలుగునూర్‌లో ఏర్పాటు చేసిన బహిరం గ సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సమితి అనే పార్టీకి జన్మనిచ్చిన పురిటి గడ్డ కరీంనగర్. కరీంనగర్‌లో మిగతా 2లో..



## నిరుపేదలకే తొలి

# ప్రాధాన్యత

## తొలిదశలో సొంత స్థలాలు ఉన్నవారికి అవకాశం

- గ్రామ పంచాయతీ సెక్రటరీ, మండల స్థాయి అధికారులు బాధ్యులుగా ఉండాలి
- ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ లోటుపాట్లు లేకుండా జాగ్రత్త తీసుకోవాలి
- లబ్ధిదారు ఆసక్తి చూపితే అదనపు గదుల నిర్మాణానికి అనుమతి ఇవ్వాలి: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,
(నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 29:

**ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో** నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. పేదలలోని పేదల నుం డి లబ్ధిదారులను ప్రాధాన్యత క్రమంలో శారీరకంగా వికలాంగులు, వ్యవసాయ కార్మికులు, భూమిలేని ప్రజలు మరి యు పారిశుధ్య కార్మికులను ఎంపిక చేస్తారు. (శుక్రవారం) సాయంత్రం తన నివాసంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంపై సీఎం సమీక్ష నిర్వహించారు. మొదటి దశలో సొంత భూమి ఉన్న వారికే ప్రాధాన్యత ఇస్తు న్నందున తగిన జాగ్రత్తలు తీసుకో వాలని, అందుబాటులో ఉన్న సాంకేతి క పరిజ్ఞానాన్ని వినియోగించి గ్రామ కార్యదర్శి, మండల స్థాయి అధికారు లను బాధ్యులను చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశిం చారు. ఇందిరమ్మ హౌసింగ్ మొబైల్ యాప్ పనితీరులో ఎలాంటి లోటు పాట్లు లేకుండా చూడాలని, లబ్ధిదా రులకు ఏ దశలోనూ ఇబ్బందులు కలగకుండా మిగతా 2లో..

## సోనియా గాంధీ పట్ల కృతజ్ఞతతో ఉండాలి

- సోనియా గాంధీ లేకుంటే తెలంగాణ వచ్చేదా?
- తెలంగాణ కోసం ఎంతోమంది బలిదానాలు చేశారు
- కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ పట్ల వివక్ష చూపిస్తున్నారు: మంత్రి పొన్నం

2



అఖిల భారత డిజిపి మహాసభకు

## ప్రధాని మోదీ

- రెండు రోజుల పాటు అఖిల మహాసభ


2



## పెద్దపులి దాడిలో మహిళ మృతి

ఆసిఫాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 29:

**కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పులి** దాడిలో మహిళ మృతిచెందింది. శుక్రవా రం ఉదయం కాగజ్‌నగర్ మండలం నజ్రు ల్ నగర్‌లో వ్యవసాయ పనులకు వెళ్తుండ గా మహిళపై పులి దాడి చేసింది. దీంతో ఆమె తీవ్రంగా గాయపడింది. తోటి కూలీ లు కేకలు వేయడంతో అది పారిపోయిం ది. వెంటనే ఆమెను దవాఖానకు తరలిం చారు. అయితే ఆమె అప్పటికే మరణిం చినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతు రాలిని గన్నారం వాసి మిగతా 2లో..






## లగచర్ల భూసేకరణ రద్దు

హైదరాబాద్,
(నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 29:

**గిరిజన, దళిత పేద రైతులకు** మద్దతుగా బీఆర్ఎస్ చేసిన పోరాటంతో రేవంత్ రెడ్డి సర్కార్ దిగొచ్చింది. లగచర్ల భూసేకరణను నిలిపివేసింది. ఈ మేరకు శుక్రవారం నాడు ఒక ప్రకటన విడుదల చేసిం ది. లగచర్ల ఫార్మాపై అభిప్రా య సేకరణకు వెళ్లిన కలెక్టర్, అధికారులపై రైతుల దాడి ఘటనను ముందుగా పసిగట్ట లేకపోవడం నిఘా వైఫల్యమే నన్న విమర్శలు వెల్లువెత్తాయి. లగచర్ల ఘటన అనంతరం అరెస్టులు, మిగతా 2లో..

నేటి ఫోకస్ న్యూస్

శనివారం 30, నవంబర్ 2024

# తెలంగాణ రాష్ట్ర సమితికి కరీంనగర్ పురిటిగడ్డ

(మొదటి పేజీ తరువాయి..)



జరిగిన సింహగర్జన ద్వారానే కేసీఆర్ దేశానికి పరిచయమ్యారు అని గుర్తు చేశారు. ఎక్కడుంది తెలంగాణ అన్నోళ్లకు ఆనాటి లోక్ సభ ఎన్నికల్లో 2 లక్షల మెజార్టీ ఇచ్చి తెలంగాణ వాదం ఎంత బలంగా ఉందో ఇక్కడి ప్రజలు చూపించారు. 2009లో ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయిందన్నప్పుడు చాలా మంది అవమానకరంగా మాట్లాడారు. తెలంగాణవాదం ఇక లేదని అన్నారు. కానీ కేసీఆర్ ఇదే కరీంనగర్ వేదికగా నా శవయాత్రనో.. తెలంగాణ జైత్రయాత్రనో అంటూ గర్జించారు. అలాంటి కరీంనగర్ గడ్డకు, కరీంనగర్ బిడ్డకు వందనం తెలియజేస్తున్నా అని అన్నారు. కరీంనగర్ ప్రజల పోరాట స్ఫూర్తి లేకుంటే తెలంగాణ సిద్ధించేదో లేదో తెలియదు. కేసీఆర్ ఆమరణ దీక్షా చేపట్టి 15 ఏళు గడిచిన సందర్భంగా ఇవ్వాళ మనం ఎటు పోవాలో తెలుసుకోవాలంటే.. ఎక్కడ ప్రారంభమయ్యామో తెలుసుకోవాలని కేసీఆర్ నిత్యం చెబుతుంటారు అని తెలిపారు. అప్పట్లో 8 ఏళ్లు హైదరాబాద్ ప్రత్యేక రాష్ట్రంగా ఉన్న మన రాష్ట్రాన్ని బలవంతంగా ఆంధ్రాతో కలిపారు. తెలంగాణను ఆంధ్రాతో కలిపినప్పుడు ఒక అమాయక అమ్మాయికి.. ఉషారైన అబ్బాయి చేస్తున్న పెళ్లి ఇది అని అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నిజామాబాద్ వేదికగా అన్నారు. ఈ బంధం బాగుంటే సరే.. లేదంటే ఎప్పుడైనా విడిపోవచ్చని చెప్పారు. ఆనాడే ఇష్టం లేని పెళ్లి చేసినట్లు ఆయనే అంగీకరించారు. ఆనాడు తెలంగాణను ఆంధ్రాతో కలిపి ఈ ప్రాంతానికి అన్యాయం చేసింది ఈ కాంగ్రెస్ పార్టీయే అని విమర్శించారు. 1956 నుంచి 1969 జరిగిన అన్యాయలకు రగలిపోయిన తెలంగాణ ప్రజలు 1969 తొలిదశ ఉద్యమాన్ని ప్రారంభించారు. 1971 వరకు ఈ ఉద్యమం అద్భుతంగా సాగింది. తెలంగాణ పౌరుషం చాటుతూ అప్పుడు ప్రజా సమితి పార్టీ 14 పార్లమెంట్ సీట్లలో 11 సీట్లు గెలిచింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కావాలన్న ఆత్మను ప్రజలు సాక్షాత్కారించారు. 371 మంది ఆనాటి పోరాటంలో అసువులు బాసారు. అయిన సరే తెలంగాణ ఆకాంక్షలను కాంగ్రెస్ పార్టీ బేఖాతరు చేసింది అని దుయ్యబట్టారు. అయినప్పటికీ ప్రొఫెసర్ జయశంకర్, ఆర్ విద్యాసాగర్ రావు , మేధావులు, కవులు, కళాకారులు ఎప్పటికైనా ఎవరైనా ఉద్యమ నేత రాకపోతారా అని తెలంగాణవాదాన్ని వ్యాప్తి చేశారు. కలిసొచ్చే కాలానికి నడిచొచ్చే కొడుకు అన్నట్లుగా కేసీఆర్ వారు అనుకున్నట్లుగా ఉద్యమాన్ని ప్రారంభించారు. కరీంనగర్ వేదికగా రణగర్జనతో కేసీఆర్ చచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో ఆయన ఉద్యమాన్ని ప్రారంభించారు. ఉద్యమం నుంచి తప్పుకుంటే రాళ్లతో కొట్టండంటూ ఎంతో ధైర్యంగా కేసీఆర్ ప్రకటన చేశారు. పదవి త్యాగంతో ఉద్యమాన్ని మొదలు పెట్టి.. ప్రాణాన్ని పణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించిన నేత కేసీఆర్ మాత్రమే అని పేర్కొన్నారు. ఇవ్వాళ చాలా మంది చాలా మాట్లాడుతూ కేసీఆర్ ని తక్కువ చేయాలని ప్రయత్నించవచ్చు. కానీ కేసీఆర్ 2001 లో తెలంగాణ కోసం పార్టీ పెట్టినప్పుడు రాజకీయంగా ఆయనకు 46 ఏళ్లు మాత్రమే. ఆయనకు నిజంగా పదవుల మీద మోజు ఉంటే అప్పటి ముఖ్యమంత్రి ఇచ్చిన మంత్రి పదవి ఆఫర్‌ను తీసుకొని హాయిగా ఉండవచ్చు. తెలంగాణ నాయకులు పదవుల కోసం ఉద్యమాన్ని తాకట్టు పెడతారన్న అపవాదుకు వ్యతిరేకంగా ముందు తన పదవులకు రాజీనామా చేసి ఆయన పార్టీ ప్రారంభించారు అని అన్నారు. 14 ఏళ్లు ఎదురుదెబ్బలు, విజయాలు, అపజయాలు, అటుపోట్లు ఎన్నో ఎదుర్కొన్నారు. సిపాయిల తిరుగుబాటు విఫలమైందని ఊరుకుంటే అనే పాట ను కూడా కేసీఆర్ రాశారు. కేసీఆర్ అంటే ఒక పేరు కాదు. కేసీఆర్ అంటే ఒక పోరు. ఉద్యమ సమయంలో కేసీఆర్ ఒక్కో మాట తూటలాగా పేలింది. రాజకీయ వేదిక ద్వారానే తెలంగాణ సాధిస్తామని ఆయన చెప్పారు అని గుర్తు చేశారు. ఈరోజు తెలంగాణ సాధన జరిగిందంటే దాని మూడు కారణాలు. ఒకటి కేసీఆర్ నాయకత్వం, రెండు అమరుల ప్రాణత్యాగం, మూడోది కాంగ్రెస్ కర్కశత్వం. కాంగ్రెస్ కర్కశత్వం కారణంగా తెలంగాణ ప్రజల్లో నిప్పు పుట్టింది. కేసీఆర్ చేసిన ఆమరణ దీక్ష కారణంగా రాష్ట్రం ఇవ్వకపోతే వీపు చింతపండు అవుతదనే పరిస్థితి వచ్చింది. విధి లేని పరిస్థితుల్లోనే కాంగ్రెస్ తెలంగాణను ఇచ్చింది అని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమంలో మన మీద తుపాకీ పట్టినోడు ఇప్పుడు ఏదోదో వాగుతున్నాడు. నీకు అధికారం ఉండవచ్చు.. కానీ ప్రజల గుండెల్లో మాత్రం కేసీఆర్ గారంటేనే ఎనలేని అభిమానం. తెలంగాణ చరిత్రలో కేసీఆర్ హిమాలయమైతే నువ్వు ఆయన కాలిగోటికి కూడా సరిపోవు అని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఎన్నో అబద్ధపు హామీలు, ఆరు గ్యారంటీలు, నంగనాచి మాటలు చెప్పి కాంగ్రెస్ వాళ్లు అధికారంలోకి వచ్చారు. తెలంగాణలో ఏ వర్గాన్ని నీ పాలన గురించి అడిగినా సరే బోరున ఏడుస్తున్నారు. గురుకులాలల్లో విద్యార్థులకు కనీసం సరైన భోజనం పెట్టలేక వాళ్లు చనిపోతున్న పరిస్థితి. ఈ పాటి పాలనకు విజయోత్సవాలంట. పోలీసులు లేకుండా ప్రజల్లోకి పోతే ఉరికించి కొట్టే పరిస్థితి ఉంది అని ఎద్దేవా చేశారు. ఇప్పుడంటే బీఆర్ఎస్‌కు ఎంతోమంది నాయకులు, పెద్ద బలగం ఉంది. కానీ 2001 లో కేసీఆర్ గారు తెలంగాణ ఉద్యమం మొదలు పెట్టిన నాడు ఎవరు లేరు. ఆనాడు మనీ, మజిల్, మీడియా, క్యాస్ట్ ఇలా ఏ పవర్ లేదు.. తెలంగాణ వస్తదా అని అందరికీ అనుమానాలు ఉండే. అనుమానాల నీలి నీడల మధ్య ఆగమ్యగోచరంగా ఉన్న పరిస్థితుల్లో కేసీఆర్ ఉద్యమ ప్రస్థానాన్ని ప్రారంభించారు అని అన్నారు. అప్పట్లో కెప్టెన్ లక్ష్మీకాంతారావు కేసీఆర్ ఏది చెబితే దానికి ఎస్ అనే వారు. అలా ఎందుకు అంటున్నారని నేను ఒకసారి అడిగితే చాలా ఆసక్తికర విషయం చెప్పారు. 2001 లోనే కేసీఆర్ తెలంగాణ వస్తదని గట్టి చెప్పే వారు. జిల్లా పరిషత్ ఛైర్మన్లు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, కేంద్ర మంత్రులు మన వాళ్లు అవుతారని అనేవారని ఆయన నాతో చెప్పారు అని తెలిపారు. ఓట్ల ద్వారానే తెలంగాణ సాధ్యమవుతుందని ఆయన చెబితే ఆయన చెప్పిందంతా సినిమా లాగా ఉందని అన్నానని అన్నారు. ఐతే కరీంనగర్‌లో జరిగే సింహగర్జనకు రెండు లక్షల మంది రాకపోతే మీరు నాతో ఉద్యమంలో ఉండవద్దని కేసీఆర్ అన్నారని చెప్పారు. ఆ రోజు సభకు మేము 5 గంటలు ఆలస్యంగా వెళ్లినా సరే రెండున్నర లక్షల మంది సభకు వచ్చారని చెప్పారు. ఆనాటి నుంచి కేసీఆర్ ఏది చెప్పినా ఆయన మాటకు ఎదురు చెప్పలేదని ఆయన అన్నారు అని గుర్తు చేశారు. 2009లో ఆమరణ దీక్ష చేసేందుకు వెళ్తున్న కేసీఆర్ ని ఇదే అల్గనూరు చౌరస్తా వద్ద అరెస్ట్ చేశారు. మమ్మల్ని తప్పించి ఆయనను అక్రమంగా అరెస్ట్ చేశారు. వందలాది పోలీసులను మొహరించి ఖమ్మం నుంచి హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించారు. కేసీఆర్ ఆ దీక్ష తెలంగాణలో అగ్గి పెట్టింది. అదే రోజు శ్రీకాంతా చారి ఆత్మ బలిదానం చేశారు. ఆ మరుసటి రోజు కిష్టయ్య అనే కానిస్టేబుల్ కూడా ఆత్మహుతి చేసుకున్నారు. ఒక్క ప్రాణం కూడా పోవద్దని ఉద్యమాన్ని ప్రారంభించానని కానీ ఇద్దరు యువకులు చనిపోయారంటూ కేసీఆర్ గుండెలు అలసిపోయేలా విలపించారు అని అన్నారు. ఆ తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీ ఐదేళ్ల కర్కషత్వం, క్రూరత్వం కారణంగా తెలంగాణలో వందలాది మంది విద్యార్థులు అత్మబలిదానం చేసుకున్నారు. కేసీఆర్ ఆమరణ దీక్ష ఉద్యమ పతాక సన్నివేశంగా మారింది. ఆ తర్వాత ఐదేళ్ల పాటు తెలంగాణ కోసం కేసీఆర్ వివిధ రూపాల్లో పోరాటం చేశారు. ఉప ఎన్నికల్లో ప్రజలు బ్రహ్మాండమైన మెజార్టీ ఇచ్చి తెలంగాణ ఆకాంక్షను చాటి చెప్పారు అని అన్నారు. ఆనాటి చరిత్ర ఇవ్వాల్టి 18, 20 ఏళ్ల పిల్లలకు తెలియదు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా చాలా మంచి పనులు చేసిందని మాత్రమే తెలుసు. కానీ కేసీఆర్ ఉద్యమ నాయకుడిగా ప్రాణాలకు తెగించి తెలంగాణ తెచ్చిందని వారికి తెలియాలి. ఆనాటి కేసీఆర్ స్ఫూర్తితో మళ్లీ తెలంగాణలో మరో పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ క్రూరమైన కాంగ్రెస్ పార్టీ మళ్లీ ప్రజలను మోసం చేస్తూ వికృతంగా వికటాట్టహాసం చేస్తోంది. కేసీఆర్ దీక్ష స్ఫూర్తిగా మళ్లీ ఒకసారి సంకల్పం తీసుకొని కాంగ్రెస్ పార్టీ మీద పోరాటం చేయాలి అని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు మనం పోరాటం చేయాల్సి ఉంది. రాబోయే నాలుగేళ్లు ప్రజల కోసం పోరాటం చేద్దాం. ప్రతి వేదికలో తెలంగాణ పక్షాన పోరాడుదాం అని పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఏర్పాటుపై సానుకూల చర్చలు

- రెండు రోజుల్లో సీఎంపై నిర్ణయం
- ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే

**ముంబై, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 29:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడై వారం రోజులు గడుస్తున్నా.. ఇప్పటి వరకూ సీఎం ఎవరన్న సందిగ్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఒకటి లేదా రెండు రోజుల్లో దీనిపై ప్రకటన వస్తుందని ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే తాజాగా వెల్లడించారు. ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, శివసేన (ఏక్ నాథ్ షిండే), నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ)లతో కూడిన మహాయుతి కూటమికి మెజారిటీ వచ్చినా సీఎం ఎవరన్న సంగతి తేలలేదు. సీఎం అభ్యర్థి ఖరారు విషయమై గురువారం దేశ రాజధానిలో బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏ మిత్రపక్షాల భేటీ జరిగింది. ఈ భేటీ అనంతరం షిండే మీడియాతో మాట్లాడారు. మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుపై కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డాతో సానుకూల చర్చలు జరిగినట్లు తెలిపారు. సీఎం పదవిపై ఒకటి లేదా రెండు రోజుల్లో నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. ఈ అంశంపై ముంబైలో మరోసారి చర్చించిన అనంతరం నిర్ణయం ప్రకటించనున్నట్లు తెలిపారు. మిత్రపక్షాల మధ్య మంచి సమన్వయం ఉందన్నారు. త్వరలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. కాగా, ఇటీవలే



జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. కూటమిలోని బీజేపీకి 132 సీట్లు, షిండే సేనకు 57, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 41 సీట్లు దక్కాయి. ఈ నేపథ్యంలో అత్యధిక సీట్లు సాధించిన బీజేపీనే ఈసారి సీఎం పదవి చేపట్టబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం డిప్యూటీ సీఎంగా ఉన్న బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీసే మహా తదుపరి ముఖ్యమంత్రి కావడం దాదాపు ఖాయమైనట్లు సమాచారం. ఇప్పటికే బీజేపీ అధిష్ఠానం ఈ మేరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేతో పాటు ఎన్డీఏ పక్షాలకు స్పష్టతనిచ్చినట్టు తెలుస్తున్నది. ఇక ముఖ్యమంత్రితో పాటు సగానికిపైగా మంత్రి పదవులను బీజేపీ తన వద్దే ఉంచుకోనున్నట్లు తెలిసింది. మహారాష్ట్రలో సీఎంతో సహా అత్యధికంగా 43 మంది మంత్రులను నియమించుకునే వీలుంటుంది. ఇందులో షిండే నేతృత్వంలోని శివసేనకు12, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 9 మంత్రి పదవులు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇందులో షిండే వర్గానికి మూడు కీలక మంత్రిత్వ శాఖలు దక్కే అవకాశం ఉన్నట్లు తెలిసింది. పట్టణాభివృద్ధి, పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్, జలవనరులు లభించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది.

## పెరిగిన చలి తీవ్రత

### న్యాల్కల్‌లో 7.9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతగా నమోదు

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 29:** రాష్ట్రంలో చలి తీవ్రత పెరగుతున్నది. సంగారెడ్డి జిల్లాలోని న్యాల్కల్‌లో రాష్ట్రంలోనే అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. శుక్రవారం ఉదయం న్యాల్కల్‌లో 7.9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత రికార్డయింది. కోహిర్‌లో 9.2 డిగ్రీలు, గుమ్మడిదలలో 9.2, సత్వార్‌లో 9.3, మెదక్ జిల్లా శివ్వంపేటలో 8.9, సిద్దిపేట జిల్లా పోతిరెడ్డిపేటలో 10.9 డిగ్రీలు నమోదయింది. ఇక ఆదిలాబాద్‌లో 9.7 డిగ్రీలు, పటాన్‌చెరులో 12.2, హనుమకొండలో 13.5, రామగుండంలో 13.8, నిజామాబాద్‌లో 14.3 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. కాగా, రాష్ట్రంలోని 31 జిల్లాల్లో 15 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు నమోదు కావడం చలి తీవ్రతకు అద్దంపడుతున్నది. ఉదయం 8 దాటినా ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావాలంటే వణికిపోతున్నారు. చలిమంటలు వేసుకుని కాచుకుంటున్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా భీమ్‌పూర్-టీలో అత్యల్పంగా 8.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైన విషయం తెలిసిందే. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యూ)లో 8.8 డిగ్రీలు, సంగారెడ్డి జిల్లా న్యాల్కల్‌లో 9.4 డిగ్రీలు, మెదక్ జిల్లా శివ్వంపేటలో 9.5 డిగ్రీలు, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో 10 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రత నమోదైంది. నిజామాబాద్ జిల్లా జుక్కల్‌లో 10.4 డిగ్రీలు, సిద్దిపేట జిల్లా కోట్‌గిరిలో 10.4, కొండపాకలో 10.6 డిగ్రీలు, నిర్మల్ జిల్లా పెంబిలో 10.7 డిగ్రీలు, వికారాబాద్ జిల్లా మరిపల్లిలో 10.8 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.



## పట్నంకి హైకోర్టులో ఊరట

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 29:** బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. లగచర్ల ఘటనకు సంబంధించి ఆయనపై నమోదైన మూడు ఎఫ్ఐఆర్‌లలో రెండింటిని హైకోర్టు కొట్టేసింది. ఒక కేసును మాత్రం కొట్టివేయకుండా వదిలేసింది. లగచర్ల ఘటన నేపథ్యంలో బొంరాస్‌పేట పోలీసులు నరేందర్ రెడ్డిపై మొత్తం మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఒకే ఘటనపై వేర్వేరు కేసులు నమోదు చేయడాన్ని ఆయన హైకోర్టులో సవాల్ చేశారు. ఆయన పిటిషన్‌పై విచారణ జరిపి తీర్పును రిజర్వ్‌లో పెట్టిన హైకోర్టు శుక్రవారం ఉదయం తాజా ఉత్తర్వులు ఇచ్చింది.

## కేసీఆర్ పోరాటం ఎప్పటికీ గుర్తుండిపోతుంది

**- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 29:** కేసీఆర్ పోరాటం ఎప్పటికీ గుర్తుండిపోతుందని, తెలంగాణ ఉద్యమ చరిత్రను మలుపు తిప్పిన రోజు అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలను ఫణంగా పెట్టిన వ్యక్తి కేసీఆర్ అని తెలిపారు. తెలంగాణను అద్భుతంగా అభివృద్ధి చేసిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. కానీ ఇవాళ తెలంగాణ సాధించిన కేసీఆర్‌ను కేసీఆర్‌ను ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ బిడ్డలపై తుపాకీ పట్టుకుని తిరిగి.. నేడు తుపాకీరాముడు ముచ్చట్లు చెబుతున్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి మండిపడ్డారు. త్వరలోనే తుపాకీ రాముడి తుప్పును ప్రజలు వదలగొడతారని విమర్శించారు.

## పార్లమెంట్ శీతాకాల సమావేశంలో ఆందోళనలు

**- సోమవారానికి సమావేశాలు వాయిదా**

**న్యూఢిల్లీ, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 29:** భారత పారిశ్రామికవేత్త అదానీ అవినీతి అంశం, యూపీలోని సంభల్‌లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలు పార్లమెంట్ శీతాకాల సమావేశాలను కుదిపేస్తున్నాయి. ఈ అంశాలపై విపక్షాలు నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి. సభలో చర్చకు పట్టుబడుతూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తున్నారు. దీంతో పార్లమెంట్ ఉభయ సభల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. గత మూడు రోజులుగా ఎగువ, దిగువ సభల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. నాలుగోరోజైన శుక్రవారం కూడా ఇదే పరిస్థితి నెలకొంది. లోక్‌సభ మధ్యాహ్నం 12వరకూ వాయిదా పడగా.. రాజ్యసభ ఏకంగా సోమవారానికి వాయిదా పడింది. ఉదయం 11గంటలకు ఉభయసభలు ప్రారంభమయ్యాయి. సమావేశాలు మొదలవ్వగానే ఎగువ సభలో ప్రతిపక్ష ఎంపీల నిరంతర నినాదాలతో సభా కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ సభ్యుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో సభను డిసెంబర్ 2వ తేదీ (సోమవారానికి)కి వాయిదా వేశారు. సోమవారం 11 గంటలకు తిరిగి సమావేశం కానున్నట్లు ప్రకటించారు.

## అఖిల భారత డిజిపి మహాసభకు ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ/హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 29:** ప్రధాని నరేంద్ర మోడీ భువనేశ్వర్‌లో శనివారం నుంచి రెండు రోజుల పాటు అఖిల భారత పోలీస్ డైరెక్టర్ జనరల్స్ (డిజిపిలు)/ ఇన్‌స్పెక్టర్ జనరల్స్ (ఐజిలు) మహాసభకు హాజరవుతారు. మూడు రోజుల మహాసభలో ఉగ్ర నిరోధం, వామపక్ష తీవ్రవాదం, తీరప్రాంత భద్రత, కొత్త నేర చట్టాలు, మాదకద్రవ్యాలు సహా జాతీయ భద్రతకు సంబంధించిన కీలక విభాగాలపై చర్చించనున్నట్లు ప్రధాని కార్యాయం (పిఎంఒ) ఒక ప్రకటనలో తెలియజేసింది. మహాసభ శుక్రవారం మొదలైంది. జాతీయ భద్రతకు సంబంధించిన విభిన్న సమస్యలపైన, పోలీస్ శాఖ ఎదుర్కొంటున్న వివిధ నిర్వహణ, మౌలిక వసతులు. సంక్షేమ సంబంధిత సమస్యలపైన స్వేచ్ఛగా చర్చించేందుకు దేశంలోని సీనియర్ పోలీస్ అధికారులు, భద్రత విభాగం అధిపతులకు ఈ మహాసభ ఒక ఇష్టాగోష్ఠి వేదిక కాగలదని పిఎంఒ తెలిపింది. నేర నియంత్రణ, శాంతి భద్రతల నిర్వహణ, అంతర్గత భద్రత ముప్పులకు సంబంధించిన సవాళ్లను అధిగమించే ప్రక్రియలు, వృత్తిపరమైన విధానాలు రూపొందించడం,పంచుకోవడం గురించి కూడా చర్చలు సాగుతాయి. మోడీ 2014లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి దేశం అంతటా వార్షిక మహాసభ నిర్వహణను ప్రోత్సహిస్తున్నారని పిఎంఒ ఆ ప్రకటనలో తెలియజేసింది. మహాసభ ఇంత వరకు గౌహతి (అస్సాం), రాణ్ ఆఫ్ కచ్ (గుజరాత్), హైదరాబాద్ (తెలంగాణ), టెకన్‌పూర్ (గ్వాలియర్, మధ్య ప్రదేశ్), స్టాట్యూ ఆఫ్ లిబర్టీ (కేవడియా, గుజరాత్), పుణె (మహారాష్ట్ర), లక్నో (ఉత్తర ప్రదేశ్), న్యూఢిల్లీ, జైపూర్ (రాజస్థాన్)లలో జరిగింది. ఇప్పుడు ఒడిశా రాజధానిలో జరుగుతోంది. విశిష్ట సేవకు రాష్ట్రపతి పోలీస్ పతకాన్ని కూడా మహాసభ సమయంలో ప్రదానం చేయనున్నారు. డిజిపి మహాసభ పట్ల మోడీ సదా అత్యంత ఆసక్తి ప్రదర్శిస్తున్నారని పిఎంఒ తెలిపింది. ఈ ఏడాది కొన్ని విలక్షణ అంశాలను మహాసభకు చేర్చారని, యోగా సెషన్, వాణిజ్య సెషన్ నుంచి రోజంతా సమర్థంగా వినియోగించుకుంటారని పిఎంఒ వివరించింది. దేశాన్ని ప్రభావితం చేసే అంతర్గత భద్రత వ్యవహారాలు, కీలక పోలీసింగ్ వంటి అంశాలపై తమ అభిప్రాయాలు, సూచనలను మోడీకి వివరించే అమూల్య అవకాశం కూడా సీనియర్ పోలీస్ అధికారులకు ఈ మహాసభలో కలుగుతుందని పిఎంఒ తన ప్రకటనలో తెలియజేసింది. కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా, ప్రధానికి ప్రిన్సిపల్ కార్యదర్శి పికె మిశ్రా, జాతీయ భద్రత సలహాదారుల అజిత్ దోవల్, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల డిజిపిలు, కేంద్ర పోలీస్ సంస్థల అధిపతులు కూడా మహాసభకు హాజరు కానున్నారు

## సోనియా గాంధీ పట్ల కృతజ్ఞతతో ఉండాలి

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 29:** దశాబ్దాల కల అయిన తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ పట్ల రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు కృతజ్ఞతతో ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. హన్మకొండ జిల్లాలోని కొత్తకొండ వీరభద్రస్వామి వారిని ఆయన దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ ఇవ్వాలనే దృఢసంకల్పం సోనియా గాంధీకి లేకుంటే రాష్ట్రం వచ్చేదా అని ఈరోజు దీక్షా దివస్ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ ఆలోచించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమాలు జరిగాయని, ఎంతోమంది బలిదానం చేశారని గుర్తు చేశారు. ప్రజాస్వామ్యయుతంగా ఆరోజు పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు పెట్టినట్లు చెప్పారు. తెలంగాణ ఏర్పాటును కించపరుస్తూ ప్రధాని నరేంద్రమోదీ వ్యాఖ్యలు చేశారని, దీనిని రాష్ట్ర బీజేపీ నేతలు ఎందుకు ఖండించడం లేదో చెప్పాలన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ పట్ల వివక్ష చూపిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని హాస్టళ్లలో ఆహారం కలుషితం కాకుండా చూసేందుకు ఫుడ్ సేఫ్టీ కమిటీ వేసినట్లు తెలిపారు.

## సంక్రాంతికి రైతు భరోసా

నవ్వాలో ఏడవాలో అర్థం కావడం లేదు. అయన గ్లూకోజులు, విటమిన్స్ తీసుకుంటూ చేసిన దీక్షకు కూడా ఇంత బిల్డప్ ఇస్తారా? కేసీఆర్ దీక్షలో ఏం తీసుకున్నారో మా గోనె ప్రకాష్ రావుని అడిగితే కుల్ల కుల్ల చెప్తడు" అంటూ కామెంట్స్ చేశారు. కేసీఆర్ ది నకిలీ దీక్ష అంటూ వ్యాఖ్యలు చేశారు. బూస్ట్ తాగుతూ, సెలైన్లు, విటమిన్స్ తింటూ దీక్ష చేసి పెద్ద త్యాగం చేసినట్టు సీన్ క్రియేట్ చేస్తున్నారని మండిపడ్డారు. కానిస్టేబుల్ కిష్టయ్యది, శ్రీకాంతాచారి ది నిజమైన త్యాగమన్నారు. తెలంగాణ ఏర్పాటు సోనియా గాంధీ నిర్ణయంతో జరిగిందన్నారు. "నేను నల్గొండ చౌరాస్తలో 11 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేశాను. కేసీఆర్ లాగా ఎప్పుడు ప్రచారం చేసుకోలే. మూడేండ్లు మంత్రి పదవి ఉండగా నేను రాజీనామ చేశాను" అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.ం

## లగచర్ల భూసేకరణ నిలిపివేత

(మొదటి పేజీ తరువాయి..)

పోలీసుల మోహరింపులతో పరిస్థితి ఇంకా ఉద్రిక్తంగానే ఉన్నది. అర్ధరాత్రి వేళ రేవంత్ సర్కార్ అండతో పోలీసులు చేసిన దమనకాండతో రాష్ట్రం అట్టుడికింది. దీంతో బాధితులకు బీఆర్ఎస్ అండగా నిలిచింది. వారిని జాతీయ మానవ హక్కుల కమిషన్ దగ్గర వరకూ తీసుకెళ్లింది. ఈ క్రమంలోనే ఎన్‌హెచ్ఆర్సీ దీనిపై విచారణ చేపట్టింది. ఇలాంటి సమయంలో రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గడం గమనార్హం.

## నిరుపేదలకు తొలి ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి..)

చూడాలని అధికారులను కోరారు. శాఖాపరంగా ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని, ఇందిరమ్మ ఇళ్ల పథకంలో గిరిజనులు, ఐటీడీఏలకు ప్రత్యేక కోటా కల్పించేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. కేటాయించిన ఇందిరమ్మ ఇళ్లలో లబ్ధిదారులకు ఆసక్తి ఉంటే అదనపు గదులు నిర్మించుకునే స్వేచ్ఛ ఇవ్వాలని అధికారులకు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు గృహ నిర్మాణ శాఖను పటిష్టం చేయాలని, అవసరమైన అధికారులు, సిబ్బందిని నియమించాలని సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులకు సూచించారు. రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యమంత్రి సలహాదారు నరేందర్, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి, గృహనిర్మాణ శాఖ కార్యదర్శి డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్, ప్రత్యేక కార్యదర్శి వి.పి.గౌతమ్ తదితరులున్నారు.

## పెద్దపులి దాడిలో మహిళ మృతి

(మొదటి పేజీ తరువాయి..)

మోర్లె లక్ష్మీగా (21) గుర్తించారు. మృతదేహంతో కాగజ్‌నగర్ అటవీ కార్యాలయం ముందు ఆమె బంధవులు ధర్నాకు దిగారు. తమకు న్యాయం చేయాలని ఆందోళన చేస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా, ఆసిఫాబాద్ జిల్లాలో గత కొన్ని రోజులుగా పెద్దపులి కలలం సృష్టిస్తున్న విషయం తెలిసిందే. గురువారం ఉదయం వాంకిడి మండలంలోని సోనాపూర్ అటవీ ప్రాంతంలో పశువుల మందపై దాడిచేసింది. తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దుల్లో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు వెల్లడించారు.



## భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి నివాసంలో హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు


ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి ) నవంబర్ :29



భారతీయ జనతా పార్టీ గురుకులాలలో విద్యార్థులకు జరుగుతున్న ఇబ్బందులపై మాసబ్ ట్యాంక్ దగ్గర మహాధర్నా నిర్వహిస్తున్న కార్యక్రమానికి బయలుదేరిన సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సి అంజి రెడ్డి భారతి నగర్ డివిజన్ అధ్యక్షులు నందరెడ్డి మహిళా మోర్చా అధ్యక్షురాలు బసమ్మ గీత తదితర బిజెపి నాయకులు అందరిని జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి నివాసంలో హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులులి

## నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి

నేటి ఫోకస్ న్యూస్ మచ్చ శ్రావణ్ రాయపర్తి



శుక్రవారం రోజు రాయపర్తి మండల కేంద్రంలోనీ దూరిశెట్టి కుమారస్వామి- వరమ్మ దంపతుల ద్వితీయ కుమార్తె వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశశ్విని రెడ్డి ఎమ్మెల్యే వెంట ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్,మరియు మండల ముఖ్య నాయకులు, స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు...

## సదాశివపేట పట్టణంలో ఎం సి హెచ్ ఆర్ డి హైదరాబాద్ లో ట్రేని IAS IPS IFSలు

ఫోకస్ న్యూస్ ప్రతినిధి సదాశివపేట్ (టౌన్)నవంబర్ :29



సదాశివపేట పట్టణంలో ఎం సి హెచ్ ఆర్ డి హైదరాబాద్ లో ట్రేని కావస్తున్న IAS IPS IFSలు 11మంది సదాశివపేట పురపాలకనందు డెవలప్మెంట్ మీద వివిధ రకాల కార్యక్రమాలు తెలుసుకొనుటకు పురపాల సంఘం కు రావడం జరిగింది వివిధ రకాల అభివృద్ధి పనులను పరిశీలించడం జరిగింది తదుపరి వారందరికీ పురపాలక సంఘం తరపున సన్మానించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పురపాలక సంఘ చైర్పర్సన్ అపర్ణ పాటిల్ ,వైస్ చైర్మన్ చింతా గోపాల్ ,J UMA% కమిషనర్ ,భాస్కర్ %ఛూా%ఉమేందర్ సింగ్ మానేజర్ మరియు రాజేష్ కుమార్ %రాజు% పాల్గొనడం జరిగింది.


## కార్తీక మాసం సందర్భంగా విజయవాడ కనకదుర్గ దేవిని దర్శించుకున్న పద్మశాలి మహిళలు

అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ నవంబర్ 29



కార్తీక మాసం చివరి శుక్రవారం సందర్భంగా పద్మశాలి మహిళ సంఘం ఆధ్వర్యంలో 30 మంది మహిళలు విజయవాడ కనకదుర్గ దేవిని దర్శించుకున్నారు. మహిళ సంఘం అధ్యక్షురాలు దాసుపత్రి శకుంతల గారి ఆధ్వర్యంలో అమ్మవారి దర్శనం చేసుకొని కృష్ణా నదిలో దీపాలను వదిలారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో మహిళ సంఘం ఆధ్వర్యంలో విహారయాత్రకు వెళ్లి దైవ దర్శనం చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి మహిళ సంఘం అధ్యక్షురాలు దాసుపత్రి శకుంతల, గంజి నిర్మల, కోట ప్రశాంతి, ఇమ్మడి రాజేశ్వరి, దాసు జంగమ్మ, కుకుడాల నారాయణమ్మ, క్యామ తిరుపతమ్మ, మాకం పద్మ, వనం శ్రీదేవి, క్యామ పద్మ, కర్నాటి బాలమణిలు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పనుల జాతర



## అంగన్వాడి కేంద్రాలు శంకుస్థాపనలు, వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ నవంబర్ 29

బాల్మూర్ మండలంలోని బాణాల తుమ్మలపేట గ్రామాల్లో గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనుల జాతరలో గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేసిన అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల జాతర కొనసాగించాలని పిలుపునివ్వడం జరిగినది. అదేవిధంగా బాణాల మరియు తుమ్మనిపేట గ్రామాల్లో నూతనంగా నిర్మించనున్న అంగన్వాడి కేంద్రాలను భూమి పూజ చేస్తూ శంకుస్థాపన చేయడం జరిగినది. తధానంతరం తుమ్మనిపేట గ్రామంలో వ్యవసాయ సహాయ సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగినది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఎన్నికల సమయంలో ప్రకటించిన వరి ధాన్యముపై 500 రూపాయల బోనస్ ను రైతులు మరియు మరింత లబ్ధి చేకూర్చే విధంగా ఉంటుందని తెలియజేశారు. ప్రజా ప్రభుత్వం అంటేనే



రైతులకు మేలు చేసే ప్రభుత్వమని మా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చినవారు అని రైతుల కష్టాలు వారికి తెలుసు కాబట్టి అన్ని రకాలుగా రైతులను ఆదుకుంటారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బల్మూరు మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటరామిరెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్, సీనియర్ నాయకులు సుధాకర్ గౌడ్, ఓబిసి అధ్యక్షులు గిరి వర్ధన్ గౌడ్, నర్సింగ్ రావు,కాశన్న యాదవ్, మాసన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దీక్షా దివాస్‌కి తరలి వెళ్లిన టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు



ఫోకస్ న్యూస్ ప్రతినిధి సదాశివపేట్ (టౌన్) నవంబర్ :29

సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సంగారెడ్డి జిల్లా దీక్ష దివాన్ కార్యక్రమానికి తరలివెళ్లిన పార్టీ శ్రేణులు సుమారు 15 సంవత్సరాల కింద కెసిఆర్ గారు తెలంగాణ రాష్ట్రం గురించి దీక్షా దివస్ దీక్ష పట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న రోజు కాబట్టి అవి స్మరించుకునేందుకు సంగారెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి ఛాయాచిత్ర ప్రదర్శన మరియు వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు మండలం నుండి సుమారు 150 మంది కార్యకర్తలు తరలి వెళ్లారు

ఇందులో భాగంగా పెద్ద గొల్ల ఆంజనేయులు మాట్లాడుతూ సూదిరిగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుంది గత పది సంవత్సరాల నుండి ప్రజలకు ఎన్నో రకాలుగా ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టి ప్రజల మనసులో స్థానం దక్కించుకున్న కెసిఆర్ గారి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే అని గుర్తు చేశారు. కాంగ్రెస్ గవర్నమెంట్ పాలిస్తున్న తీరును బట్టి ప్రజల్లో తీవ్ర అసంతృ నెలకొంది అని చెప్పి వారు దుయ్యబట్టారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తొంట యాదమ్మ కిష్టయ్య మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు మండల ప్రధాన కార్యదర్శి అరిపోద్దిన్ సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధీర్ రెడ్డి మాజీ ఎంపీటీసీలు సునీత సుధాకర్ సత్యనారాయణ మాధవరెడ్డి అహ్మద్ సంతోష్ గౌడ్ రవి అల్లం లలిత మాజీ సర్పంచులు లక్ష్మారెడ్డి పెద్దగొల్ల శ్రీహరి మునిగే నవీన్ హనుమంత్ రెడ్డి నల్లోల్ల కుమార్ దశరథ శేఖర్ సంగమేశ్వర్ మాజీ సర్పంచ్లు మాణిక్ రాములు గడ్డమీది సత్యనారాయణ ఉపసర్పంచ్లు జానీమియా శ్రీశైలం నాయకులు అక్షయ్ రాజశేఖర్ రెడ్డి రాందాస్ శంభు ప్రసాద్ ఇందూరి వీరయ్య పాషామియా తొంటారాజు సురేష్ చోటు మియా మక్సూజు ఇస్మాయిల్ అరిపోద్దిన్ గోపాల్ రెడ్డి రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు

## సి.ఎస్ శాంత కుమారితో విలీనంపై ప్రత్యేక సమావేశం

### కంటోన్మెంట్ ప్రాంతాన్ని జిహెచ్ఎంసిలో విలీనం అయ్యే విధంగా చూడాలి

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నవంబర్ 29:

డిఫెన్స్ మినిస్ట్రీ జాయింట్ సెక్రెటరీ ల్యాండ్స్ మరియు వర్క్స్ తో డిసెంబర్ 4న జరగబోయే వీడియో కాన్ఫరెన్స్ లో కంటోన్మెంట్ విలీనం గురించి, ప్రస్తావించాలని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి నీ, ఎమ్మెల్యే శ్రీ గణేష్, కంటోన్మెంట్ వికాస్ మంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు సంకి రవీందర్ వివిధ



అంశాల గురించి చర్చించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ విలినానికి రాష్ట్ర ప్రభుత్వం అనుకూలంగా ఉందని, డిఫెన్స్ మినిస్ట్రీ జాయింట్ సెక్రెటరీ తో జరిగే సమావేశం విలీనం అంశాలపై స్థానిక ప్రజలకు న్యాయం జరుగుతుందని కచ్చితంగా విలీనం ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.

## గోశాలలో గోవులకు పశుగ్రాసం అందించిన లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ టీచర్స్

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 29

శుక్రవారం డివోషనల్ యాక్టివిటీస్ లో భాగంగా పట్టణ కేంద్రంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ టీచర్స్ ఆధ్వర్యంలో ఆ సంస్థ అధ్యక్షులు చింతల సురేష్ పర్యవేక్షణలో పట్టణ కేంద్రంలో గల గోశాలలోని గోవులకు హిందువుల పవిత్ర మాసం కార్తీక మాసం సందర్భంగా పశుగ్రాసం ( పశువుల దాన) అందించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా గోశాలలోని గోవులకు పశువుల దాన అందించడం సంతోషకరంగా ఉందన్నారు.




గోవులకు సేవ చేసుకోవడం సనాతన ధర్మం అని, చాలా సంతోషాన్ని ఇచ్చిందని , గోవులలో దేవుళ్ళు కొలువై ఉంటారని హిందువులు విశ్వసిస్తారని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి వెలిదె సురేష్ కుమార్, డయాబెటిక్ క్యాంపు చైర్మన్ ఆర్.యాకయ్య, క్లబ్ డైరెక్టర్ ఇల్లందుల శ్రీనివాస్ మరియు హంగర్ రిలీఫ్ చైర్మన్ తోట రమేష్ పాల్గొన్నారు.



## పట్టణ పద్మశాలి సంఘ సభ్యులు ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఏర్పాటు

ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి ) నవంబర్ :29

సదాశివపేట పట్టణ పద్మశాలి సంఘం సభ్యులు అందరు కలిసి టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డిని కలిసి ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాబూజీ విగ్రహమును సదాశివపేట పట్టణంలోని శివశక్తి లాడ్జ పక్కన, దుర్గమ్మ మందిరం కు వెళ్లే కందకం రోడ్డు జంక్షన్ లో ఏర్పాటు చేయుటకు స్థలమును కేటాయించుట గురించి విన్నవించుకోగా నిర్మల జగ్గారెడ్డి సానుకూలంగా స్పందించి త్వరగా విగ్రహ ఏర్పాటు జరిగేటట్లు చూస్తానని మాట ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పట్టణ పద్మశాలి సంఘం తరుపున నిర్మల జగ్గారెడ్డి కి ధన్యవాదములు తెలియజేయండం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం, ప్రధాన కార్యదర్శి నక్క ప్రభాకర్, బిట్ల ప్రేమ్ కుమార్, గున్నాల సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.


## ఎంప్లాయిస్ సంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి డా " మర్రి రాఘవయ్యకి గజమాలతో ఘనంగా స్వాగతం పలికిన..

### వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ సి ఆర్ ఇ ఎస్, సికింద్రాబాద్ అసెంబ్లీ కంటెస్టెడ్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్..

### ఎం.జి .అరుణ్ కుమార్, డివిజనల్ సెక్రెటరీ,బ్రాంచ్ సెక్రటరీ లాలాగూడ

### లాలాగూడ వర్క్ షాప్ లో యూనియన్ గుర్తింపు ఎన్నికల ప్రచారం

ఫోకస్ న్యూస్ ,సికింద్రాబాద్ కంటోన్మెంట్ నవంబర్ 29:



లాలాగూడ వర్క్ షాప్ లో యూనియన్ గుర్తింపు ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి డా " మర్రి రాఘవయ్య కి గజమాలతో ఆదం సంతోష్ కుమార్ , అరుణ్ కుమార్ లు ఘనంగా స్వాగతం పలికారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులకు న్యాయం జరగాలంటే, కార్మికుల డిమాండ్స్ అమలు జరగాలంటే ఎన్నికల్లో ఎంప్లాయిస్ సంఘ్ ని అఖండ మెజారిటీ తో గె లిపించుకోవాల్సిన బాధ్యత కార్మికులు పైన ఉంది. మీ యొక్క అమూల్యమైన ఓటును పనిచేయని యూనియన్లకు వేసి వృధా చేసుకోవద్దని కోరారు. కనుక ఎంప్లాయిస్ సంఘ్ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదం సంతోష్ కుమార్, అరుణ్ కుమార్, యూనియన్ నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే కబ్జా నుండి కాపాడాలి

### బీరంగూడ స్మశాన వాటిక తప్పుడు దస్తావేజులతో కబ్జా చేయడానికి ప్రయత్నం : బీరంగూడ గ్రామస్తులు

ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి ) నవంబర్ :29



సంగారెడ్డి జిల్లా బీరంగూడ స్మశాన వాటిక తప్పుడు దస్తావేజులతో కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని తక్షణమే కాపాడాలని బీరంగూడ గ్రామస్తులు కబ్జా నుండి కాపాడాలని గ్రామస్తులు తాసిల్దార్ ను కలిసి వినతి పత్రము సమర్పించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదెల్లి రవీందర్,ఎడ్ల రమేష్ మాట్లాడుతూ కబ్జాదారులు బీరంగూడ స్మశాన వాటిక కబ్జా చేయడానికి ప్రయత్నము చేస్తున్నారని బీరంగూడ పలు కాలనీలతోజనాభా విపరీతంగా పెరిగిపోయినందున స్థలము సరిపోక ఇబ్బందులు పడుతుంటే ఉన్న స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని తక్షణమే కబ్జా అడ్డుకొని వారిపై కేసులో నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ స్థలాలు కాపాడడంలో డైనమిక్ గా వ్యవహరిస్తున్న తహసిల్దార్ గీతను ఈ సందర్భంగా అభినందించి శాలువాతో సన్మానము చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదెల్లి రవీందర్,ఎడ్ల రమేష్, చిన్న వీరేష్,మక్కా మల్లేశం, గుట్టమీది పెంటయ్య, నక్కల కిష్టయ్య,బంటు ప్రవీణ్, బంటు రమేష్,దండు జ్ఞానేశ్వర్,దండు రాజు,ఎడ్ల అశోక్ పాల్గొన్నారు.

# కేసీఆర్ దీక్ష దివస్ త్యాగ ఫలమే ఈనాటి తెలంగాణ అన్న

# మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు





అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్

నేడు దీక్ష దివస్ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అమరులస్థూపానికి నివాళులర్పించి అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, నాగర్ కర్నూల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ గువ్వల బాలరాజు. అనంతరం వారు మాట్లాడుతూ కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో ఉద్యమ నేత కేసీఆర్ ప్రాణాలను పణంగా పెట్టి దీక్ష దివస్ చేపట్టడంతో అప్పటి యూపీఏ ప్రభుత్వం దిగివచ్చి ప్రత్యేక తెలంగాణను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడం జరిగిందని కేసీఆర్ దీక్ష దివస్ త్యాగ ఫలమే ఈనాటి తెలంగాణ అని గుర్తు చేశారు. గతిని మార్చిన ఉద్యమనేత కేసీఆర్ గారని ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అవిశ్రాంతంగా పోరాటం చేసి తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అలుపెరగని పోరాటం చేశారని ఈ దీక్ష దివస్ తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమైన రోజన్నారు.తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధికి తెలంగాణకు రక్షణ కేసీఆర్ గారే అని ఆనాటి గొప్ప దీక్ష దివస్ రోజుని స్ఫూర్తిగా తీసుకుని రాబోయే రోజుల్లో 420 హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై ప్రతి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కంకణం కట్టుకొని మళ్ళీ మరో తెలంగాణ ఉద్యమం తరహా ఉద్యమించి మళ్ళీ బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకొద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు విజయ సింహా రెడ్డి, నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, పార్టీ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్ రావు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహబూబ్ నగర్ జిల్లాలో జరగబోయే రైతు పండుగ మహాసభను విజయవంతం చేయాలి

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 29

పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో డైరెక్టర్లతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి, సంవత్సరకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లాలో జరిగే రైతు పండుగ మహాసభను వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని తొర్రూరు, పెద్దవంగర, నెల్లికుదురు మండలాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు, తెలంగాణ రాష్ట్రంలో రైతులను రాజులను చేయాలనే సంకల్పంతో రైతులు పండించిన ప్రతి గింజకు కూడా కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేస్తున్నామని, రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రైతులు పండించిన సన్నరకం ధాన్యానికి క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని అన్నారు, గత ప్రభుత్వ హయాంలో రైతులు పండించిన పంటకు గిటుబాటు ధర అయ్యాక బోనస్ ఇవ్వకుండా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు పదివేల రూపాయల నష్టపరిహారం ఇస్తానని చెప్పి కేసీఆర్ ఇవ్వలేదని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం లో రైతుకు పెద్దపీట వేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు.

## రాష్ట్రస్థాయి జ్యూరిస్ట్ అవార్డు గ్రహీత మాజీ సర్పంచ్ శత్రు నాయక్ సన్మానించిన గిరిజన నాయకులు

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ నవంబర్ 29

నల్లమల్ల ప్రాంతానికి చెందిన అమ్రాబాద్ మండలం వటవర్ల పల్లి గ్రామ మాజీ సర్పంచ్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సేల్ చైర్మన్ మీ శత్రు నాయక్ కి రాష్ట్ర ఇంటలెక్చువల్ ఫోరం ఆర్గనైజర్ వారు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా టాప్ 10 మెంబర్స్ లో లీగల్ క్యాంపు న్యాయ సలహాల్లో ఉచిత సేవలు చేసే ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే ప్రజాసేవకు అంకితం చేసిన జ్యూరిస్ట్ సేవారత్నం అవార్డును నల్లమల్ల ప్రాంతానికి చెందిన వి చత్రు నాయక్ నాయక్ రావడానికి సంతోషంగా ఉందని ఈ సందర్భంగా వారిని మర్యాదగా పూర్వకంగా కలిసిన



గిరిజన నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మోనిలాల్ నాయక్ శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బిజీగా మారిన త్రిష

సినిమాల మీద సినిమాలు

బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న స్టార్ హీరోయిన్లలో టాప్‌లో ఉంటుంది చెన్నై సోయగం త్రిష. ఈ భామ ప్రస్తుతం తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో లీడింగ్ హీరోలతో సినిమాలు చేస్తోంది. త్రిష ఖాతాలో అజిత్ కుమార్ నటిస్తోన్న విదాముయార్చి, చిరంజీవి నటిస్తోన్న విశ్వంభర సినిమాలున్నాయి. దీంతోపాటు మాలీవుడ్ యాక్టర్ టొవినో థామస్ నటిస్తోన్న ప్రాజెక్ట్ కూడా ఉంది. కాగా 2025 జనవరిలో త్రిష అభిమానులు, ఫాలోవర్లకు డబుల్ ట్రీట్ ఇవ్వబోతుందన్న వార్త నెట్టింట రౌండప్ చేస్తోంది. విదాముయార్చి 2025 పొంగళ్ కానుకగా రాబోతున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. మరోవైపు టొవినో థామస్ సినిమా కూడా జనవరిలోనే రాబోతుంది. టొవినో థామస్‌తో చేస్తున్న ఐడెంటిటీ మలయాళంలో త్రిష రెండో ప్రాజెక్ట్.

ఈ రెండు సినిమాల విడుదల తేదీలపై క్లారిటీ రావాల్సి ఉండగా.. తాజా వార్తల ప్రకారం ఒకేసారి త్రిష డబుల్ ట్రీట్ ఇవ్వబోతుండటం ఖాయమైనట్టే. ఈ లెక్కన త్రిష అభిమానులకు మాత్రం పండగే అని చెప్పాలి. మరోవైపు మోహన్ లాల్‌తో రామ్, అజిత్ కుమార్-అధిక్ రవిచంద్రన్ గుడ్ బ్యాడ్ అగ్లీ ప్రాజెక్ట్, మణిరత్నం-కమల్ హాసన్ థగ్ లైఫ్ సినిమాలు కూడా త్రిష లైన్‌లో ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన విదాముయార్చి టీజర్‌కు మంచి స్పందన వస్తోంది.



## పుష్ప-2 నుంచి పీలింగ్స్ సాంగ్ ప్రోమో రిలీజ్



టాలీవుడ్, పాన్ ఇండియాతో పాటు వరల్డ్ వైడ్‌గా మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా పుష్ప 2 ది రూల్.


సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్‌లో అల్లు అర్జున్ మరోసారి టైటిల్ రోల్‌లో నటిస్తుండగా.. కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ చిత్రం డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో వరుస అప్‌డేట్‌లను ఇస్తుంది చిత్రబృందం. ఈ మూవీ నుంచి ఇప్పటికే ట్రైలర్‌తో పాటు మూడు పాటలను విడుదల చేసిన చిత్రబృందం తాజాగా మరో సాంగ్‌ను అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ మూవీ నుంచి పీలింగ్స్ అనే పాట ప్రోమోను పుష్ప టీమ్ తాజాగా విడుదల చేసింది. కొచ్చిలో జరిగిన మూవీ ఈవెంట్‌లో అల్లు అర్జున్ ఈ పాట గురించి అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించిన ప్రోమోను వదిలారు. ఈ పాటలోని పల్లవి లిరిక్స్‌కు సంబంధించి అన్ని భాషల్లోనూ మలయాళంలోనే ఉండనున్నాయి. ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉన్న ఈ ప్రోమోను మీరు చూసేయండి.

## ఎలాంటి ఉల్లంఘన జరగలేదు : నయన తరుపున లాయర్

'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీ విషయంలో లేడీ సూపర్ స్టార్ నయనతార , తమిళ స్టార్ నటుడు ధనుష్ మధ్య వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. నయన్ డాక్యుమెంటరీలో పర్మిషన్ లేకుండా 'నేనూ రౌడీనే' మూవీలోని మూడు సెకండ్ల క్లిప్పింగ్‌ను వాడుకున్నారంటూ ధనుష్.. నయన్ దంపతులపై మద్రాసు హైకోర్టులో రెండు రోజుల క్రితం దావా వేశారు. దీనిపై నయన్ తరఫు లాయర్ తాజాగా స్పందించారు. డాక్యుమెంటరీలో ఎలాంటి కాపీరైట్ ఉల్లంఘనా జరగలేదని స్పష్టం చేశారు. డాక్యుమెంటరీలో వినియోగించిన విజువల్స్ సినిమాలోనివి కావని తెలిపారు. అవి బీటీఎస్‌కు సంబంధించినవని స్పష్టం చేశారు. అది వ్యక్తిగత లైబ్రరీలో భాగం అని తెలిపారు. కాబట్టి అది ఉల్లంఘన కిందకు రాదని ఓ ఆంగ్ల మీడియాతో అన్నారు. మరోవైపు ఈ కేసుకు సంబంధించి మద్రాసు హైకోర్టులో తదుపరి విచారణ డిసెంబర్ 2న (సోమవారం) జరగనుంది. కాగా, నయన్.. ధనుష్ మధ్య గతకొంత కాలంగా వార్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. నయనతార పెళ్లితో పాటు ఆమె జర్నీకి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీని రూపొందించింది. ఈ డాక్యుమెంటరీ ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. అయితే, ఈ డాక్యుమెంటరీలో ధనుష్ నిర్మాతగా వ్యవహరించిన 'నేనూ రౌడీనే' మూవీ షూటింగ్ క్లిప్పింగ్స్‌ని వాడుకున్నారు. ఆ క్లిప్పింగ్‌ను డాక్యుమెంటరీలో వాడుకునేందుకు అనుమతి లేకపోవడంతో రూ.10కోట్ల పరిహారం ఇవ్వాలని ధనుష్ డిమాండ్ చేశారు.

ఈ మేరకు నయనతారకు లీగల్ నోటీసులు కూడా పంపారు. ఈ క్రమంలోనే ధనుష్‌ని లక్ష్యంగా చేసుకొని నయనతార ఓ బహిరంగ లేఖను విడుదల చేసింది. చట్టపరంగా తేల్చుకుంటానని తేల్చి చెప్పింది. ప్రస్తుతం ఈ వ్యవహారం తమిళ చిత్ర పరిశ్రమలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలోనే ధనుష్ కోర్టును ఆశ్రయించడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.





## అవును వచ్చే నెలలోనే నా పెళ్లి : కీర్తి సురేష్

గత కొంత కాలంగా జరుగుతున్న పెళ్లి ప్రచారంపై అగ్ర కథానాయిక కీర్తి సురేశ్ తాజాగా స్పందించారు. ఆ వార్తలను నిజం చేస్తూ.. వచ్చే నెలలో తన బాయ్‌ఫ్రెండ్‌ను పెళ్లాడనున్నట్లు స్పష్టం చేశారు.కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని కీర్తి సురేశ్ సందర్శించుకున్న విషయం తెలిసిందే. శుక్రవారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి సేవలో పాల్గొన్నారు. దర్శనం అనంతరం ఆలయం వెలుపల కీర్తి సురేశ్ మాట్లాడారు. ఈ మేరకు పెళ్లి వార్తలపై స్పష్టతనిచ్చారు. గోవాలో తన పెళ్లి జరగనున్నట్లు ప్రకటించారు. అందుకే స్వామివారి దర్శనానికి వచ్చినట్లు వెల్లడించారు. మరోవైపు తన రిలేషన్‌షిప్ స్టేటస్‌పై కీర్తి సురేష్ బుధవారం అధికారిక ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ప్రియుడు ఆంటోనీతో దీపావళి సందర్భంగా తీసుకున్న ఓ ఫొటోను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసింది. తమ స్నేహబంధం జీవితాంతం కొనసాగనుందని తెలిపింది. ఈ వార్త తెలుసుకున్న పలువురు సినీ సెలబ్రిటీలు కీర్తి సురేష్‌కు శుభాకాంక్షలు అందజేశారు. ఇక రిపోర్ట్స్ ప్రకారం.. డిసెంబర్ 11, 12 తేదీల్లో గ్రాండ్ వెడ్డింగ్ జరగనున్నట్లు తెలిసింది. ఈ వివాహ వేడుకకు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరుకానున్నట్లు సమాచారం.